

సబ్ కలెక్టర్ రాహుల్ మీనా కు ఘన వీడ్కోలు పలికిన ఎంపీడీవో తోట చందన

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఆగష్టు : 24 శనివారం సంపుటి : 28 సంచిక : 202

# రాష్ట్రాన్ని రామ రాజ్యంగా తీర్చిదిద్దుతాం

## - జగన్ పాలనపై ఘాటైన వ్యాఖ్యలు చేసిన కందుల





అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగస్టు 23): ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర మొత్తం 13,326 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు ఏర్పాటు చేయడం గొప్ప పరిణామం అని, రాష్ట్రంలో రామ రాజ్యం తీసుకొని రావడం ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని దరిమడుగు గ్రామంలో గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం జిల్లాగా చేస్తాం, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తాం, ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ పూర్తిస్థాయిలో నిర్మిస్తాం, అభివృద్ధి బాటలో మార్కాపురం నియోజకవర్గాన్ని నడిపిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు మార్కాపురం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. మండలంలో మొత్తం 8 కోట్ల పనులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 3.15 కోట్లతో సీసీ రోడ్డు, కమ్యూనిటీ సోక్ పిట్‌లు, వ్యక్తిగత సోక్ పిట్లు, 2లో

## పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మిస్తాం



### - ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే ముత్తుముల

అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు 23):పట్టణంలోని రాచర్ల రోడ్ రైల్వే గేట్ వద్ద ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎన్డీ యే ప్రభుత్వం కట్టుబడి ఉందని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మా గుంట శ్రీనివాసులు రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రె డ్డి తెలిపారు.శుక్రవారం మధ్యాహ్నం గిద్దలూరు పర్యటనకు వచ్చిన ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే ముత్తుములతో కలిసి రైల్వే గేట్ ను పరి శీలించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించటానికి 2లో

## ఇసుక పంపిణీలో అక్రమాలు జరిగితే ఫోన్ చేయండి



### - జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

అగ్ని న్యూస్, ఒంగోలు (ఆగస్టు 23): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశా లు జారీచేశారు.ఒంగోలులోని మీడియా సమావేశంలో ఆమె మాట్లా డుతూ.. ఇసుక కావాల్సిన ప్రజలు ఆన్లైన్లో బుకింగ్ చేసుకునే సౌక ర్యం కల్పిస్తున్నామని అన్నారు.ఇసుక పంపిణీలో ఎక్కడైనా అక్రమా లు జరిగితే ప్రజలు 18005994599 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయవచ్చునన్నారు.పారదర్శకంగా ఇసుక పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామ పంచాయితీలకు మహర్దశ



### - ఎమ్మెల్యే దామచర్ల

అగ్ని న్యూస్,ఒంగోలు (ఆగస్టు 23): మండలంలోని యరజర్ల గ్రా మంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్ర మంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ 2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth

24 శనివారం , ఆగష్టు 2024

## సబ్ కలెక్టర్ రాహుల్ మీనా కు ఘన వీడ్కోలు పలికిన ఎంపీడీవో తోట చందన

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు 23):సబ్ కలెక్టర్ గా విధులు నిర్వర్తించి కాకినాడ జాయింట్ కలెక్టర్ గా పదోన్నతి పొందిన రాహుల్ మీనా ను మార్కాపురం ఎంపిడిఓ తోట చందన ఘనంగా సత్కరించారు. ఎన్నికల సమయంలో సబ్‌కలెక్టర్ సేవలను, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ఆమె కొనియాడారు. జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించనున్న రాహుల్ కు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. సబ్‌కలెక్టర్ బంగ్లా లాన్ లో వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా పలువురు రెవెన్యూ అధికారులు సబ్ కలెక్టర్ రాహుల్ మీనా కు ఘనంగా వీడ్కోలు పలికారు.

## రాష్ట్రాన్ని రామ రాజ్యంగా తీర్చిదిద్దుతాం

మొదటి పేజి తరువాయి

ఫామ్ పాండ్‌లు, బోర్‌వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్‌లు, పశువుల షెడ్లు మొదలైనవి వివిధ పనులు చేపడతామని అన్నారు. మార్కాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఎంపిడిఓ చందన మాట్లాడుతూ స్వర్ణ గ్రామపంచాయతీ పేరుతో గ్రామపంచాయతీని ముందుకు తీసుకెళ్లాలని మన గౌరవ ముఖ్యమంత్రి ఆదేశించారని పేర్కొన్నారు. స్థిరమైన పంచాయతీలుగామారడానికి 4 థీమ్‌లు గా విభజించినట్లు తెలిపారు.

థీమ్ ఒకటి: గృహావసరాలను అందించడం

థీమ్ రెండు: మెరుగైన సాధారణ సౌకర్యాలకు యాక్సెస్

థీమ్ మూడు: మెరుగైన కమ్యూనికేషన్ (రోడ్ కనెక్టివిటీ) సౌకర్యం

థీమ్ నాలుగు: స్వయం సమృద్ధమైన మౌలిక సదుపాయాలు కల్పించడం.త్వరలో రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు ఎంఆర్‌వో చిరంజీవి తెలిపారు.ఉపాధి హామీ బెనిఫిషియరీస్ యొక్క హక్కులు,అనుమతించదగిన పనులు మొదలైన వాటి గురించి ఏపీఓ జీవరత్నం ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ బట్టగిరి గౌతమి గోపాల్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు,మట్టం వెంకటేశ్వర్లు, సెనగ నాసర్ రెడ్డి జనసేన నాయకులు సాదిక్,గ్రామసభలో మండల స్థాయి అధికారులు, తాసిల్దార్ చిరంజీవి, ఏపీవో జీవరత్నం, పంచాయతి ఏ ఈ మోహన్ రాజ , డాక్టర్ రోహిత్ నాయక్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జ్యోతి, టిఏ కాశి, ఫీల్డ్ అసిస్టెంట్ జవ్వాజి మల్లికార్జున్ రెడ్డి, ముదిరెడ్డి అశోక్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మిస్తాం

మొదటి పేజి తరువాయి

ఆర్ ఓ బి నిర్మాణ ఆవశ్యకత ఎంతో ఉందని,సంబంధిత రైల్వే అధికారులతో పాటు ఆర్ ఓ బి నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎన్డీయే ప్రభుత్వం గిద్దలూరు పట్టణ ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా ప్రధానమైన రైల్వే గేట్ సమస్యను పరిష్కారం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు శుక్రవారం స్థల పరిశీలన చేయటం జరిగిందని, అతి త్వరలోనే నిర్మాణ ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలోనే ఆర్ ఓ బి నిర్మాణం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే గుంటూరు జోనల్ అధికారి, ఆర్ అండ్ బి, రెవిన్యూ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామ పంచాయితీలకు మహర్ధశ

మొదటి పేజి తరువాయి

పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్దన్ మాట్లాడుతూగత ప్రభుత్వం మొక్కుబడిగా గ్రామ సభలను నిర్వహించిందని, కానీ మహాకూటమి ప్రభుత్వం ప్రజలను భాగస్వాములుగా చేసుకుంటూ గ్రామసభలు నిర్వహించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. యరజర్ల గ్రామ సమగ్రాభివృద్ధికి ఈ ఏడాది తొలి విడతగా రూ. 1. 20కోట్లు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వీటితో సిమెంట్ రహదారులు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. మిగతా నిధులు రాబోయే కాలంలో విడుదల చేస్తామన్నారు. గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన దాదాపు 13 వేల కోట్ల రూపాయలు నిధులు గత ప్రభుత్వం వేరే అవసరాలకు మళ్ళించడం వల్ల గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లించే పరిస్థితి లేదన్నారు. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటు పడిందన్నారు. కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మహాకూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రూ.990 కోట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. దీనివల్ల గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, బీజేపీ నాయకులు యోగయ్య యాదవ్, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ప్రకాశం పంతులు జయంతి



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు 23): గ్రంథ పాలకురాలు ఎన్ ఎం ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలోని గ్రంథాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు ,ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## ఎయంసీ ఆవరణలో అనధికారికంగా వాహనాల విక్రయ స్టాల్




అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు 23): పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో అశోక్ లైలాండ్ వాహనాల ను విక్రయించేందుకు అనధికారికంగా స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఇలా చేయడంపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మార్కెట్ యార్డ్ సెక్రటరీ కే రామకృష్ణ ను వివరణ కోరగా రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని కాబట్టి మార్కెట్ యార్డ్ ఆవరణలో అశోక్ లైలాండ్ వాహనాల ను విక్రయించే కేంద్రాన్ని ఏర్పాటు చేయించామని తెలియజేశారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# అందరికీ ఆదర్శం ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు



## యం ఈ ఓ ఆంజనేయులు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఆగస్టు23):మండలంలోని అన్ని పాఠశాలల్లో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించినట్లు యం ఇ ఓ ఆంజనేయులు తెలిపారు.మండలంలోని యం పి పి యస్ గురిజేపల్లి (మెయిన్) , పాఠశాలలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రకాశం పంతులు జీవితం ఎన్నో సాహసాలకు పెట్టింది పేరనీ , ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు.ప్రత్యేకాంధ్రరాష్ట్ర ఉద్యమంలో సైమన్ కమీషన్ కు ఎదురొడ్డి తుపాకులకు వెనుకాడక గుండెచూపిన ధైర్యశాలి అనీ అందుకే ఆయన్ని అందరూ ఆంధ్రకేసరి అన్నారన్నారు.టంగుటూరి ప్రకాశం పంతులు మన జిల్లా వాసి కావటం మనకెంతో గర్వకారణమనీ , కటిక పేదరికంలో పుట్టినా విద్యను నిర్లక్ష్యం చేయకుండా విదేశాలలో బారిష్టర్ పూర్తిచేసి రావటం ఆయన పట్టుదలకు నిదర్శనమన్నారు.కార్యక్రమంలో ముందుగా యం ఇ ఓ ఆంజనేయులు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకు ముందు గురిజేపల్లి గ్రామ సభలో నోడల్ అధికారిగా హాజరై ప్రసంగించారు.

### ఉత్సాహంగా పాఠశాలలలో నేషనల్ స్పేస్ డే :

మండలంలోని అన్నిపాఠశాలల్లో జాతీయ అంతరిక్ష దినోత్సవం ఎంతో ఉత్సాహంగా నిర్వహించినట్లు యం ఇ ఓ ఆంజనేయులు తెలిపారు.చిన్నప్పుడు పాఠాలలో , పాటలలో చెప్పినట్లు చందమామ ఎంతో దూరంలో లేదని , గత సంవత్సరం చంద్రయాన్ 3 ద్వారా మన దేశం చంద్రుని పై పరిశోధనలకు శ్రీకారం చుట్టిందనీ , నేటికి చంద్రయాన్ 3 ఒక సంవత్సర కాలం పూర్తిచేసుకున్న శుభదినంగా నేషనల్ స్పేస్ డే నిర్వహించటం అభినంద నీయమన్నారు.ఇటువంటి ప్రయోగాలు పరిశీలనల ద్వారా విద్యార్థుల లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మతను పెంపొందించి దేశ పురోభివృద్ధికి బాటలు వేసినవారం అవుతారన్నారు.యం పి పి యస్ గురిజేపల్లి (మెయిన్) లో విద్యార్థులకు అంతరిక్షం గురించి అవగాహన కల్పిస్తూ చక్కని వ్యోమగామివేషధారణతో విద్యార్థులను తయారుచేసి వివరించిన ఉపాధ్యాయురాలు శాసనాల లలితను యం ఇ ఓ ఆంజనేయులు ప్రత్యేకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జాకబ్ , ఉపాధ్యాయులు లలిత,గురవమ్మ, సునీత, చాంద్ బాషా, సీఆర్పీ శ్రీను లు పాల్గొన్నారు.

# బ్యాంకు పురోభివృద్ధికి బిజినెస్ కరస్పాండెంట్ల సహకారం ఎంతో అవసరం

**- ఏపిజీబి ఆర్ఎం**




అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగస్టు 23): ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మార్కాపురం ప్రాంతీయ కార్యాలయం పరిధిలో పనిచేసే ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్ల సమావేశం ప్రెస్ క్లబ్ ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో బిజినెస్ కరస్పాండెంట్ల పనితీరుపై రివ్యూ నిర్వహించారు. గ్రామీణ బ్యాంకుల్లో నెంబర్ వన్ స్థానంలో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ తమ పరిధిలో ఉన్న ఖాతా దారులకు అందిస్తున్న వివిధ డిపాజిట్ పథకాలు, రుణ సౌకర్యాలు, సామాజిక భద్రతా స్కీములు గురించి వివరిస్తూ బ్యాంకు పురోభివృద్ధికి బిజినెస్ కరస్పాండెంట్ల సహకారం ఎంతో అవసరమని కోరారు. ఏప్రిల్ నుంచి జూన్ నెల వరకు మంచి పనితీరు ప్రదర్శించిన బ్యాంకు ప్రతినిధులకు అవార్డుల బహూకరించారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో ప్లాటినం, సేవింగ్స్, బ్యాంక్ ఖాతా, ప్లాటినం కరెంట్ ఖాతాల ద్వారా ఖాతాదారులకు ఎటువంటి అదనపు చార్జీలు లేకుండా వివిధ నగదు జమ, బదిలీ అవకాశాలు కలగచేస్తున్నట్టు, అన్ని ఇతర బ్యాంకులు కంటే ఫిక్స్ డిపాజిట్లపై ప్రగతి కుబేర్ పథకం ద్వారా 444 రోజులకు అధిక వడ్డీ 8.30 శాతం చెల్లిస్తున్నట్లు, ఖాతాదారులు లావాదేవీల నిర్వహణకు బ్యాంకు ను సంప్రదించకుండా ఇంటి నుండే నిర్వహించడం కోసం మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డు, డిజి ఖాతా, క్యూఆర్ కోడ్స్, యూపీఐ, వాట్సాప్ బ్యాంకింగ్ వంటి సౌకర్యాలను కలుగజేస్తున్నారని, ఖాతాదారులు ఈ పథకాలను విరివిగా ఉపయోగించుకొని బ్యాంకు పురోభివృద్ధికి తోడ్పడాలని కోరారు. రైతులకు వ్యవసాయ రుణాలు, పాడి పశువుల రుణాలు, పొదుపు సంఘాల మహిళలకు రుణాలు, ముద్ర రుణాలు, విశ్వకర్మ రుణాలు, ప్రధానమంత్రి సబ్సిడీ పథకాలు, గృహ నిర్మాణం కొరకు, సోలార్ ఫెన్సింగ్ కొరకు, సోలార్ విద్యుత్ కొరకు వివిధ రకాల రుణాలు పిల్లల ఉన్నత చదువుల కొరకు రుణ సౌకర్యాలు కలుగ చేస్తూ సామాజిక బాధ్యతగా సామాజిక భద్రతా స్కీములు, జీవన జ్యోతి బీమా యోజన సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి స్కీములు అందుబాటులో ఉంటున్నట్లు తెలియజేశారు. భారత దేశ పురోభివృద్ధి గ్రామీణ అభివృద్ధి మీద ఆధార పడుతుందని మహాత్మా గాంధీ చెప్పిన ఆచరణ మూలంగా పనిచేస్తున్న గ్రామీణ బ్యాంకులో గ్రామీణ అభివృద్ధికి సహకరించడం కోసం తమ బ్యాంకు ద్వారా బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించి వారి ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలందరికీ బ్యాంకు యొక్క డిపాజిట్ రుణ సాంకేతిక జీవిత బీమా వంటి ఆర్థిక సౌకర్యాలను ఆరోగ్య భీమా సౌకర్యాన్ని కలగచేస్తున్నట్టు తెలియజేశారు.ఈ సమావేశానికి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఎం రఘురాం, హెడ్ ఆఫీస్ చీఫ్ మేనేజర్ రసూల్ సాహెబ్, రీజనల్ ఆఫీస్ సీనియర్ మేనేజర్ భువనేశ్వర్, బిజినెస్ కరస్పాండెంట్లు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కందులను కలిసిన రూరల్ ఎస్సై అంకమ్మరావు

అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు 23): మార్కాపురం గ్రామీణ ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై అంకమ్మరావు, శుక్రవారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రజలకు రక్షణ కల్పించడం లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే సోదరుడు



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు 23): మండలం లోని కొంగలవీడు గ్రామంలో శ్రీశ్రీ వినాయక గంగమ్మ పోతురాజు స్వామి వార్ల ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ ముఖ్య అతిధిగా పాల్గొని ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన కృష్ణ కిషోర్ కు పూలమాల శాలువా వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, గ్రామ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గోన్నారు.

## ఇస్రో భారీ నమూనా తో విద్యార్థుల ప్రదర్శన




అగ్ని న్యూస్,తర్లుపాడు (ఆగస్టు 23): మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ఆగస్టు 23 చంద్రయాన్ -3 విజయోత్సవ సూచికగా సృజనాత్మకంగా భారీ రాకెట్ ని నిర్మాణాన్ని తయారుచేసి విద్యార్థులకు చంద్రయాన్ 3 ఘనతను తెలియజేసారు. భారతదేశం అంతరిక్ష విభాగంలో ప్రాచీన కాలం నుండి ఆధునిక కాలం వరకు తనదైన శైలిలో విజయాలను అందిస్తుందని, అంతరిక్ష విజయాలను మానవాళికి సద్వినియోగపడే సాంకేతిక అభివృద్ధిని విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చల్లా నాయుడు, గోసు శ్రీనివాసులు, భాస్కర్, ఆనంద్ బాబు, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:

## బీ.చెర్లోపల్లె గ్రామ సభలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం




అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఆగస్టు 23): మండల వ్యాప్తంగా ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గ్రామ సభలలో భాగంగా పెద్దారవీడు మండల ములోని బీ.చేర్లోపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆకుమళ్ళ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామ సభలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రాజు కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా సర్పంచ్ ఆకుమళ్ళ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే ప్రతీ కార్యక్రమాన్ని అమలు చేస్తూ వస్తుందని గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గానికి రూ.15 కోట్లు మంజూరు చేయటం జరిగిందని, గ్రామాలను అన్ని రంగాలలో ముందుకు నడిపించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కంకణం కట్టుకున్నారని గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేస్తే, గ్రామాలను అభివృద్ధి చేస్తేనే గ్రామ స్వరాజ్యం సాధ్యమని ఎన్డీయే ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు.బీ.చెర్లోపల్లె పంచాయతీలోని ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో ఎంపీడీవో రాజు కుమార్ కి తెలియచేయగా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మూడమంచు రాజారావు, పంచాయతీ సెక్రటరీ బాల కోటయ్య, సచివాలయం ఏఇ .రామయ్య, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ రాణి, ఫీల్డ్ అసిస్టెంట్ , గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.




## గ్రామాభివృద్ధి కోసమే గ్రామసభలు

అగ్నిన్యూస్,తర్లుపాడు(ఆగస్టు23): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా ఒకేసారి రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయితీలలో గ్రామ సభలు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా తర్లుపాడు మండలంలోని 16 పంచాయతీల లో చెన్నారెడ్డిపల్లి,తర్లుపాడు,పోతలపాడు, గానుగుపెంట,నాగేల్ల ముడుపు మీర్జాపేట, గొల్లపల్లి కలుజువ్వలపాడు, రాగసముద్రం, తుమ్మలచెరువు, సీతా నాగులవరం, మంగళకుంట, తాడివారిపల్లి, కేతగుడిపి, మిర్జెపేట, సూరేపల్లి పంచాయితీ లలో ఎంపిడిఓ నరసింహులు, ఏఓ టి వెంకటేశ్వర్లు, పంచాయితీరాజ్ ఏఈ శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ ఏఈ నిర్మల్ బాబు , పశు వైద్యాధికారి డాక్టర్ నందన, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి , సుబ్బారావు,ఆర్ డబ్లు ఎస్ ఎఈ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ సుబ్బారెడ్డి, ఏపీఓ కొండయ్య, ఏపీయం పిచ్చయ్య,దేవలప్మెంట్ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఐసీడి ఎస్ సూపర్ వైజర్ కృష్ణవేణి పర్యవేక్షణలో ఆయా పంచాయితీ కార్యదర్శులు అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. హర్టికల్చర్, సిసి రోడ్లు, సైడ్ కాలువలు, గ్రావెల్ రోడ్లు, జంగిల్ క్లియరెన్స్, గోకుల షెడ్లు, స్మశాన వాటిక ప్రహరీగోడలు పనులపై తర్లుపాడు పంచాయితీ లో 63 పనులు, చెన్నారెడ్డి పల్లి 36 పనులు,మీర్జెపేట పంచాయితీ లో 50 పనులు, గొల్లపల్లి పంచాయతీ లో 42 పనులు నాగేళ్లముడుపు24 పనులు, కేతగుడిపి 22పనులు, పోతలపాడుపంచాయతీ లో 23పనులు, గానుగపెంట పంచాయతీ లో 26పనులు,సురేపల్లి పంచాయతీ లో 12పనులు, రాగసముద్రం పంచాయతీ లో 33పనులు, సీతానాగులవరం పంచాయతీ లో 10 పనులకు గ్రామ సభలో అర్జీలు వచ్చాయని అన్ని పనులకు తీర్మాణాలు చేసి నిధులను బట్టి ఒక్కో పని పూర్తి చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, తర్లుపాడు మండలం లోని పంచాయతీ కార్యదర్సులు తర్లుపాడు అచ్యుతరావు, కేతగుడిపి పిన్నిక గోపి క్రిష్ణ, సీతానాగుల వరం కార్యదర్శి బాలకృష్ణ, పోతలపాడు కార్యదర్శి శుభాకర్,గానుగపెంట కార్యదర్శి శివ, చెన్నారెడ్డి పల్లి కార్యదర్శి మోహనరెడ్డి, తాడివారిపల్లి కార్యదర్శి పద్మ, రాగసముద్రం వెంకటేశ్వరరెడ్డి,మండల టిడిపి నాయకులు, అన్నిగ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధి కే ఉపాధిహామీ గ్రామసభలు

- ప్రత్యేక అధికారి జగన్నాధరావు



అగ్ని న్యూస్, పెద్ద దోర్నాల (ఆగస్ట్ 23):మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో శుక్రవారం ఉపాధి హామీ పథకంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి జగన్నాధ రావు,మండల అభివృద్ధి అధికారి నాసర్ రెడ్డిల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఇందులో భాగంగా అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్ ల అధ్యక్షతన జరిగిన గ్రామ సభలలో 2024- 25 సంవత్సరమునకు సంబంధించి ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టవలసినటువంటి అభివృద్ధి పనుల గుర్తింపు కొరకు ఈ ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు. ముఖ్యంగా గ్రామాలలో మౌలిక సదుపాయాలు, వ్యవసాయ ఆధారిత పనులు ఉపాధి లేనివారికి ఉపాధి కల్పించే విధంగా పని దినాల కొరకు ఈ యొక్క పనులను చేపట్టడం జరుగుతుందని తద్వారా ఉపాధి హామీ, ఇతర నిధులతో అభివృద్ధి పనులు కొనసాగించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా గ్రామాలలో ప్రజల నుండి పనులను గుర్తించి జాబితాలు తయారు చేసి ప్రణాళికలను గ్రామ పంచాయతీ తీర్మానాల ద్వారా ప్రభుత్వానికి నివేదిక అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. దోర్నాల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ చిత్తూరు హారిక అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జగన్నాధరావు ఎంపీడీవో నాసర్ రెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో సాలమ్మ, కూటమి నాయకులు ఏరువా మల్లికార్జున్ రెడ్డి, రావికింది సుబ్బరత్నం జంగిలి పిచ్చయ్య, జెడి లక్ష్మయ్య షేక్ బాబు, కేతి వెంకట మురళి, తంగిరాల శ్రీరామ్ రెడ్డి లు పాల్గొన్నారు. మండలంలోని 13 పంచాయతీల పరిధిలో ఈ గ్రామసభల ద్వారా అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసినట్లు పంచాయతీ సెక్రటరీలు తెలిపారు.ఈ గ్రామసభలలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## గోవుల సంరక్షణ కొరకు అన్ని చర్యలు తీసుకుంటాం



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు23): పట్టణంలో కోతకు తరలిస్తుండగా పట్టుబడిన గోవులు, కోడె దూడల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని పివి రమేష్ రెడ్డి డాక్టర్ జె వి నారాయణ సంయుక్తంగా తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులో గోవులకు 500 కట్టల పశుగ్రాసం,నీరు తాగేందుకు తొట్లు, ఏర్పాటు చేసినట్లు తెలిపారు గాయపడిన పశువులకు పశుసంవర్ధక శాఖ అధికారుల సహకారంతో చికిత్స నిర్వహించినట్లు తెలిపారు.గోవుల సంరక్షణ కొరకు ప్రత్యేకంగా పశు పోషకులను నియుక్తి చేసినట్లు తెలిపారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గోసంరక్షణ కొరకు పశుగ్రాసం , ఆర్థిక సహకారం అందజేయాలని కోరారు. గిద్దలూరు నియోజకవర్గ దేవాలయాల సమన్వయ కమిటీ, ఆర్ ఎస్ ఎస్, సమరసతా సేవా ఫౌండేషన్, బిజెపి హిందూ సంఘాల నాయకులు సంయుక్తంగా గోవుల సంరక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



## బాదం వారి వివాహ మహోత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్, మార్కాపురం (ఆగస్టు23): సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం నందు బాదం వెంకటేశ్వర్లు, అల్లురమ్మ ల కుమారుడి వివాహానికి మాజి ఎమ్మెల్యే, మార్కాపురం వైసీపీ సమన్వయ కర్త అన్నా వెంకట రాంబాబు హాజరయ్యారు. నూతన వధూవరులు అయిన వెంకట నాగ సురేష్ కుమార్,శివసాయి నాగజ్యోతి లను ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి... ఉప ముఖ్యమంత్రి నిర్ణయం హర్షణీయం

అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు24):గ్రామ స్థాయిలో స్థానిక సంస్థలను గ్రామాలను అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయము హర్షణీయం అని పంచాయతీరాజ్ మినిస్టీయల్ సంఘం మండల పరిషత్ ఉద్యోగుల సంఘం నాయకులు తెలిపారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి మార్కాపురం తాలూకా యూనిట్ మినిస్ట్రీ రియల్ సంఘం అధ్యక్షులు కుందూరు వెంకట రమణారెడ్డి, పంచాయతి రాజ్ నాయకులు, ఎన్జీవో  మార్కాపురం తాలూకా యూనిట్ కార్యదర్శి వడ్లమాని శ్రీనివాస్ లు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎకెవికె లో ప్రకాశం పంతులు జయంతి



అగ్ని న్యూస్,ఒంగోలు (ఆగస్టు 23): ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఒంగోలు లోని ఎకెవికె కళాశాల పాలకమండలి సభ్యులు డాక్టర్ అమృతవల్లి దేవి వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమృతవల్లిదేవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆంధ్ర కేసరి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోలగట్ల వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.





RK అగ్ని న్యూస్ The Power Of Truth
24 శనివారం , ఆగష్టు 2024

# అంగరంగ వైభవంగా జడ్పిటిసి చలమారెడ్డి కుమార్తె వివాహం









## - హాజరైన ఎమ్మెల్యే తాటిపర్తి , కెపి కొండారెడ్డి

(అగ్ని న్యూస్,మార్కాపురం)

సీనియర్ రాజకీయ నాయకుడు, జడ్పిటిసి ఏరువా చలమారెడ్డి కుమార్తె భాను వివాహం సౌజన్య ఫంక్షన్ హాల్ లో శుక్రవారం వైభవంగా జరిగినది.పెద్దారవీడు మండలం శివాపురం గ్రామస్తులు అందే చిన్న రామకోటి రెడ్డి ,సావిత్రిల ఏకైక కుమారుడు శివరామిరెడ్డి, జడ్పిటిసి ఏరువాచలమారెడ్డి, సరస్వతి కుమార్తె భాను లు 23 వ తేదీ శుక్రవారం నాడు వివాహ బంధంతో ఒక్కటయ్యారు.జడ్పిటిసి చలమారెడ్డి అంటే జిల్లాలో తెలియని రాజకీయ నాయకులు ఉండరు అనడంలో అతిశయోక్తి కాదు.ముఖ్యంగా మార్కాపురం డివిజన్ పరిధిలో ప్రతి ఒక్కరికి సుపరిచితుడు. అంతేకాకుండా రాజకీయ కురవద్రుడు మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి కి అల్లుడు కావడంతో ఈ వివాహ వేడుకకు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.వివాహానికి హాజరైన ప్రముఖులలో ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కెపి. కొండారెడ్డి , జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి ఉన్నారు.మార్కాపురం లోని సౌజన్య కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఈ వివాహ వేడుకలో కుటుంబసభ్యులు, వధూవరుల స్నేహితులు, జిల్లాకు చెందిన అనేకమంది రాజకీయ ప్రముఖులు, పలువురు పాల్గొన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)